జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 7 | జనవరి | 2025 | పేజీలు : 8



గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ

## పరిష్కారానికి చర్యలు...

జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ



•2లో

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్

-అన్ని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరి

-రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల కండిషన్ పరిశీలించాలని, అన్ని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈనెల 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్ విద్యాశాఖ తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్, ఏసీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు. అక్కడ తక్షణమే భద్రతా ఏర్పాట్లు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారిని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన 82 ప్రాంతాలలో 68 చోట్ల ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మిగతావి కూడా పరిష్కరిస్తామన్నారు. పోలీసు శాఖ నోడల్ అధికారి సమన్వయంతో రోడ్డు భద్రతపై అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ మిగతా2లో..




రైతు సంక్షేమ కాంగ్రెస్

# ప్రభుత్వ లక్ష్యం

-దేశంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

-ఏడాదిలోనే 55వేల ఉద్యోగాలను భర్తీ చేశాం

-అప్పులు చేసైనా హామీలను అమలు చేస్తున్నాం

-రైతుల రుణమాఫీకి 21 వేల కోట్లు ఖర్చు చేసినం

-పంజాబ్ రాష్ట్రంలో 33 నెలలలో 50 వేల ఉద్యోగులు మాత్రమే భర్తీ చేశారు

-ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలని

పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో జనవరి 06 ప్రజా జ్యోతి**

రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనీ దేశంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని, అంతేకాకుండాబీ ఆర్ ఎస్ పార్టీ పదేళ్ళల్లో భర్తీ చేయని ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనిమాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పంజాబ్ రాష్ట్రంలో 33 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి గొప్పగా చెప్పుకుంటున్నారని ఏద్దేవా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారుసందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు చేసెందుకు కాల పరిమితి ఐదు సంవత్సరాలున్నా

మిగతా2లో..

# కేటిఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం

-రేవంత్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుంది

-రాష్ట్ర ప్రభుత్వ వాటా ముప్పైకోట్లు ఇవ్వడం వల్లనే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు నడుస్తున్నాయి

-మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుట కొరకు కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకున్నాడు

-గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లనే కేబుల్ బ్రిడ్జి మీద డైనమిక్ లైట్లు వెలగడం లేదు

-సుడా ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపడుతున్నాం

-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

•2 లో



# సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి...

రైతు భరోసా 12 వేలకు పెంపు..

భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను

ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు : విప్ ఆది

•2 లో



# ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్

ఈ ఈ ని ఆదేశించారు.
జిల్లాలో కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్నాయని, అలాంటి చోట్ల సూచికలను ఏర్పాటు చేయించాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన కోసం ఒక పాఠశాలలో ట్రాఫిక్ పార్క్ ని ప్రారంభించాలని అన్నారు.
ఆర్టీసీ, పాఠశాల బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని, ప్రమాదాల నివారణకు ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రతి బస్సుకు ఉండేలా చూడాలని ఆర్టీసీ, వైద్యారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బోర్డులపై అత్యవసర ఫోన్ నెంబర్ విధిగా ఉండాలని తెలిపారు.
ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలు ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వస్తాయో గుర్తించి అక్కడి సిబ్బంది పోలీసుల సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్డు రవాణా శాఖ అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ కండిషన్లో లేని వాహనాలపై తగు చర్య తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నచోట్ల వద్ద నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పోలీస్ శాఖ తరపున ప్రమాదాల నివారణకు ఒక నోడల్ అధికారిని నియమిస్తామన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కండిషన్ లో లేని వాహనాలను గుర్తించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్ల నెట్వర్క్ హాస్పిటల్ సిబ్బంది, అంబులెన్స్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని, ఏవైనా ప్రమాదాలు జరిగితే గోల్డెన్ అవర్లో ప్రాణాలు కాపాడగలమని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ సమన్వయంతో అవసరమైన చోట మరమ్మతులు చేస్తే ప్రమాదాల నివారించవచ్చని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రోడ్లు భవనాల శాఖ ఈఈ జి సాంబశివరావు, డిఈఈ మనోహర్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్.ఎం భూపతిరెడ్డి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరుపేద వర్గాలకు సంక్షేమ పథలకాలను అందించేందుకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలనుదశల వారీగా అమలు చేస్తున్నామన్నారు. రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత విద్యుత్ అమలు చేయగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తు%శీ%దన్నారు. వంట గ్యాస్ మహిళకు ఆర్థిక భారం పడకుండా మూడు నెలల్లో 500లకే అమలు చేసినమన్నారు. ఏక మొత్తంగా రుణ మాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీకె మాత్రమే సాధ్యమైందని యూపీఏ ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేసేందుకు ఏక మొత్తంగా లక్ష రూపాయలు రుణ మాఫీ చేసి0దని కానీబీజేపీ కనీసం రైతులకు రుణ మాఫీ చేయాలనే ఆలోచన కూడా చేయలేదనీ జీవన్ రెడ్డి విమర్శించారు. రైతులకు ఎంత భూమి ఉన్న పీ ఎం కిసాన్ యోజన కింద కేవలం ఇచ్చేది కేవలం ఆరు వేల మాత్రమేనని అది కూడా మూడు దశల్లో ఇస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీ మొదటి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా ఐదేళ్లు రుణమాఫీ చేసిందని విమర్శించారు. రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేక చేతులు ఎత్తేసిందని చెబుతూ కేసీఆర్ రుణమాఫీ చేయలేక ఎన్నికల ప్రణాళిక లో కూడా రుణమాఫీ అంశాన్ని చేర్చలేదని
కానీ కాంగ్రెస్ పార్టీ రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేసెందుకు ఎన్నికల ప్రణాళికలో చేర్చేందుకు రాహుల్ గాంధీ చొరవ తీసుకుని దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకోసం రెండు లక్షల రుణ మాఫీకోసం 21 వేల కోట్లు ఖర్చు చేశామని జీవన్ రెడ్డి చెప్పారు. టీ ఆర్ ఎస్ పెట్టుబడి సాయం రు. 4వేలతో మాత్రమే ప్రారంభించి జి ఓ నంబర్ 241 ప్రకారం సాగు చేసే రైతులకు మాత్రమే అని స్పష్టంగా పేర్కొన్నారని చెబుతూ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేసి, ప్రభుత్వ%శీ% జారీ చేసిన ఆదేశాలతో సంబంధం లేకుండా సాగు చేయాని భూములను కూడా రైతు పెట్టుబడిఇచ్చి ప్రజా ధనం దుర్వినియోగం చేశారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రజా ధనం సద్వినియోగం చేయలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటకు 7500 ఇస్తామని చెప్పింది వాస్తవమేనని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పులు చేసైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు సాగు చేసే భూములపై ఏ విధమైన ఆంక్షలు లేకుండా సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి పంటకు 6వేల చొప్పున రెండు పంటలకు 12వేలు అందిస్తామని తెలిపారు. రైతు కూలీలు మరింత దయనీయ స్థితిలో ఉన్నారు.. రైతు కూలీలకు చేయూత అందించేందుకు నెలకువెయ్యి చొప్పున ఏడాదికి 12వేలు అందిస్తున్నామని జీవన్ రెడ్డి చెప్పారు. పదేళ్ల కాలంలో రైతు కూలీలను ఆదుకోవాలని ఏనాడైనా బీజేపీ కానీ, బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కానీ ఆలోచన చేసిందా అని ప్రశ్నించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తీరును హర్షించాల్సింది పోయి విమర్శించడం.. బాధాకరమనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని రైతు భరోసా అమలు చేస్తున్నారని బీజేపీ విమర్శించడంపై జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు చేయకపోతే చేయలేదు అంటారు..
అమలు చేస్తే విమర్శిస్తారు.. అసలుమీరు సంక్షేమ పతాకాలు అమలు చేయాలని కోరుకుంటున్నారా.. చేయవద్దనుకుంటున్నారా అని నిలదీశారు. సన్న రకాలకు మద్దతు ధరకు అదనంగా బోనస్ రు. 500 ఇస్తున్నది కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అని పునరుద్ఘాటించారు. సన్న బియ్యం ఇవ్వాలనే కూడా సంకల్పించామని వివరించారు. ఎనిమిదేళ్లుగా మెస్ చార్జీలు పెంచలేదు.. నిరుపేదలకు నాణ్యమైన భోజనం పెట్టేందుకుకాంగ్రెస్ పార్టీ మెస్ చార్జీలు పెంచిందన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ కార్డు ఆరోగ్య భద్రత.. జనవరి 26 నుండి రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు. ప్రతి పక్షాలు ప్రభుత్వాన్ని విమర్శలు చేయడమే కాదు.. మంచిని కూడా గ్రహించాలి జీవన్ రెడ్డి హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బండ శంకర్, పుప్పాల అశోక్, దుర్గయ్య, బీరం రాజేష్, గుంటి జగదీశ్వర్, చందా రాధకిషన్, కమటాల శ్రీనివాస్, నల్ల స్వామి రెడ్డి, పరీక్షిత్ రెడ్డి, లైశెట్టి విజయ్, బొల్లి శేఖర్, ధర రమేష్ బాబు, భారీ, గంగం మహేష్, రజినీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ చే ఫర్నిచర్ స్టోర్ ప్రారంభం

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్లో గల సాయిబాబా టెంపుల్ ముందు శ్రీవిద్య ఫర్నిచర్, హెూమ్ అప్లయెన్సేస్ స్టోర్ను సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తో పాటు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, జగిత్యాల టౌన్ సీఐ వేణు గోపాల్, స్టోర్ యాజమన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కేటీఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**

కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఇక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఊరుకోరని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పది సంవత్సరాలయినా చేయనోల్లు ఒకేసారి ఇరవైఒక్క వేల కోట్లు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం అయిదు వందలు బోనస్ ఇచ్చి రెండు పంటలకు కలిపి ఒకేసారి రైతు భరోసా ఇస్తుంటే ఓర్వలేక మాట్లాడుతున్న కెటిఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి గంగాధర మండలం వచ్చి నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఇతనికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసులో ఏవన్ ముద్దాయి గా ఉండి విచారణకు సహకరించకుండా పారిపోయాడని చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని అన్నారు. రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదనడం సిగ్గు చేటని ప్రజలకు బండి సంజయ్ కుమార్ పై ఎటువంటి భరోసా లేకుండా అయ్యిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు కొనసాగుతున్నాయిమల్టీపర్పస్ పార్క్ పనులు గాని స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు గాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు గాని రాష్ట్ర ప్రభుత్వ వాటా కేంద్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన పనులు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఇవన్నీ జరుగుతున్నట్టు బ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుటకు రెండు వందల ముప్పై నాలుగు కోట్లు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొట్టుక పోయిన మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంల నష్టపరిహారం కాంట్రాక్టర్ చెల్లించే విధంగా నివేదిక ప్రభుత్వానికి వెళ్లిందని త్వరలో కాంట్రాక్టర్ నుండి రికవరీ జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు.
వేలం వేసి వదిలేసిన అంగారక టౌన్ షిప్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నాం, సుడా నిధులతో అభివృద్ధి చేపడుతున్నాం అని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో శ్రవణ్ నాయక్ కార్పొరేటర్ భూమాగౌడ్ నాయకులు ఆర్ష మల్లేశం, కాషెట్టి శ్రీనివాస్, మెండి చంద్రశేఖర్, గంట శ్రీనివాస్, ఆకుల నర్సయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, జక్కుల మల్లేశం, కొట్టె ప్రభాకర్, వాడే వెంకట్ రెడ్డి, మేరాజ్, ఆశ్రఫ్, శేహెన్షా, పెద్దిగారి తిరుపతి, సుదర్శన్, ఎల్లారెడ్డి, హనీఫ్, మహమ్మద్ భారీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ

# పరిష్కారానికి చర్యలు...

జగిత్యాల క్రైమ్ జనవరి 06 ప్రజా జ్యోతి:
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# సహకార సంఘాలతోనే రైతుల అభివృద్ధి...

కోనరావుపేట జనవరి 6(ప్రజాజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలతోనే రైతులు ఆర్థికంగా బలపడి అభివృద్ధి చెందుతున్నారని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన
ఎరువుల గోదామును కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు తమ వంతు సేవ చేసేందుకు ముందుకు వచ్చి, మేలైన వంగడాలను, ఎరువులను తక్కువ ధరకే అందిస్తున్నాయని అన్నారు. గుర్తింపు పొందిన సహాయ సహకార సంఘాలకు ప్రభుత్వం చేయూతని అందిస్తుందని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో కోల్డ్ స్టోరేజ్ గోదాములు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడటం తన దృష్టికి వచ్చిందని ప్రభుత్వం ద్వారా కోల్డ్ స్టోరేజ్ గోదాంల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ ల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర లేని సమయంలో వాటిని కోల్డ్ స్టోరేజీలలో నిలువచేసి తదుపరి అమ్ముకునే వేసులుబాటు ఉంటుందని తద్వారా రైతులు తమ పండించిన పంటలకు అధిక ధరను పొందవచ్చునని తెలిపారు. రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావల చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్లు మేర రైతు రుణమాఫీ చేసామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందన్నారు. అయినా సంక్షేమం అభివృద్ధి ఎక్కడ కూడా ఆపడం లేదని పేర్కొన్నారు. సంవత్సర కాలంలో రైతులకు వివిధ రూపాలలో 54 వేల కోట్లు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.. సన్నపు రకాలకు 500 బోనస్ ఇచ్చామన్నారు.. వచ్చేనెల నుండి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని, మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రైతులకు వడగల వాన వల్ల నష్టపోతే నష్టపరిహారంతో పాటు, పంట బీమా సౌకర్యాన్ని కల్పించామని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే విధంగా రైతులకు 12 వేల రూపాయలను ఇందిరమ్మ రైతు భరోసాను జనవరి 26 నుండి అందజేస్తామని ఆయన తెలిపారు. ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లిస్తామన్నారు. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల నుంచి 17 లక్షల మంది భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలు ఉంటాయని అంచనా వేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు లబ్ధి పొందనున్నరని అన్నారు. రాజకీయాలకతీతంగా కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు. అనంతరం కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య
మాట్లాడుతూ కోనరావుపేట సింగిల్ విండో గత ఐదేళ్ల క్రితం నాలుగు కోట్ల రూపాయల ఆదాయం కలిగి ఉందని, ఇప్పుడు ఉన్న పాలకవర్గం దానిని 10 కోట్ల రూపాయల ఆదాయంకు పెంచిందని, అంతేకాకుండా సహకార సంఘం లక్షల రూపాయల విలువ గల స్థిరాస్తిని కూడా కలిగి ఉండేలా గోదాముల నిర్మాణానికి కృషి చేశామన్నారు. ఇదంతా కూడా తమ పాలకవర్గ సమిష్టి కృషితోనే జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, కోనరావుపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటీ భూమ్ రెడ్డి, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, మహేశ్వరి, రమ, కిషన్ రెడ్డి, రంగారెడ్డి, పారేళ్ల రాజు, ఆనందం, భూపతిరెడ్డి ఫ్యాక్స్ సీఈవో కేశవులు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డు అందుకున్న సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్ జనవరి 6 ( ప్రజా జ్యోతి ):**
లయన్స్ క్లబ్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడిగా మాటేటి సంజీవ్ కుమార్ ఎంపికయ్యారు. ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో లయన్ ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి వైస్ ఛాన్సలర్ కాకతీయ, పాలమూరు యూనివర్సిటీ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఉత్తమ జిల్లా అధ్యక్షుడి అవార్డును అందుకున్నారు. ఉత్తమ జిల్లా లయన్స్ క్లబ్ అవార్డు అందుకోవడం,అలాగే ఉత్తమ జిల్లా కోశాధికారిగా పూసాల సాంబమూర్తి అవార్డు అందుకున్నారని మాటేటి సంజీవ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ చేయడంలో సదా ముందు వరుసలో ఉంటుందని, అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్,ఆడెపు సదానందం,జూపల్లి తిరుమల్ రావు,ఎరబల్లి సుధీర్ రావు,పల్లా అనిల్,హరహ చక్రవర్తి,నోముల వేణు



గోపాల్,నరేందర్,కోడూరి సతీష్,కోడూరి వెంకటేశం,సతీష్,దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి

**-అన్ని హాస్టళ్లను తనిఖీ చేయండి**
**-విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**
**-ఎంపీడీవోలు తహసీల్దార్లు ప్రజావాణికి తప్పనిసరిగా రావాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**
కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి అనంతరం వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులు, ధరణి, భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.
జిల్లాలోని అన్ని హాస్టళ్లను తనిఖీ చేసి సౌకర్యాలు పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలకు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని సూచించారు.త్వరలో మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ఈ నెల 30 వ తేదీలోగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి లో సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. తమ పరిధిలోని భూ సేకరణకు సంబంధించిన కేసులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరాలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్




దేశాయ్ మాట్లాడుతూ. లబ్ధిదారుల గుర్తింపునకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయడంపై అధికారులను అభినందించారు. ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే పూర్తి చేయాలన్నారు. యాప్ లో వివరాలను తప్పుగా నమోదు చేసినట్లు తేలితే సర్వే చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అంచనా వ్యయం, పెండింగ్ బిల్లుల వివరాల వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్నఈజీఎస్, ఆర్అండ్ బీ, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 15 వేలు ఇస్తామని రైతులను మోసం చేశారు

**కాంగ్రెస్ అంటేనే మోసాలకు, నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్**
**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**
రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా ఎకరానికి రూ. 15,000 ఇస్తామని ఆశలు పెట్టి ఏడాది కిందట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేడు రూ . 12 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసానికి, నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సభల్లో ప్రతి చోట రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.”ఇప్పుడైతే 10 వేలు, మాకు ఓటేస్తే 15వేలు ఇస్తం” అని ఊరించిండని, కాంగ్రెస్ మేనిఫెస్టో , ఆరు గ్యారంటీల్లో ఈ పథకం వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. రైతాంగాన్ని అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని, ఇప్పుడు మాటలు మారుస్తూ రైతులను దారుణంగా వంచిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆశలను కాంగ్రెస్ అడియాసలు చేసిందని, రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ. 7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ. 6 వేలకు కుదించారని విమర్శించారు. వాన కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ. 15 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని.. బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్గానే




మిగిలిపోయిందన్నారు. పంటల బీమా పత్తా లేకుండా పోయిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ


**యోగా నిత్యజీవితంలో ఓ భాగం కావాలి**
**యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర**

**కరీంనగర్ బ్యూరో,జనవరి 6, (ప్రజాజ్యోతి)**
యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని,ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు,ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ రమణాచారి,మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.




## చొప్పదండిలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ, కార్యకర్తల సమావేశం, శంకుస్థాపనలు





**చొప్పదండి ,జనవరి 6 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి, ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కష్టపడిన కార్యకర్తలకు భరోసా కల్పించే క్రమంలో 300 మందికి పైగా కార్యకర్తలకు 10 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిన భీమా పత్రాలను వారికి అందజే శారు. తదుపరి 22 మంది లబ్ధిదారులకు 22,02,552 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలో తక్షణ సహాయ చర్యల కింద మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరు కాబడ్డ 4 లక్షల రూపాయల విలువగల డ్రై క్లీనింగ్ షాపును మహిళలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్ట్ యూట్యూబ్ యాంకర్ గా శ్రీలత



**గోదావరిఖని , జనవరి 6(ప్రజాజ్యోతి)**
బెస్ట్ యూట్యూబ్ యాంకర్ గా గోదావరిఖనికి చెందిన జక్కిన శ్రీలత ఎంపికయ్యారు. బుధవారం హైదరాబాద్ కు చెందిన బాబా అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఏం పీ కన్వీనర్ హాల్ లో యూట్యూబ్ కళాకారులకు 6వ విడత సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీలత బెస్ట్ యాక్టర్ గా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా శ్రీలతకు శాలువా కప్పి సత్కరించారు . జ్ఞాపక బహుకరించారు.

## డివైడర్ల మధ్యలో చెట్లను తొలగించాలి

**జమ్మికుంట, జనవరి6,ప్రజాజ్యోతి :**
జమ్మికుంట పట్టణంలోని ప్రధాన రహదారి పై హుజురాబాద్ రోడ్డులో ఉన్న డివైడర్ల లో పెద్ద వృక్షాలుగా మారిన చెట్లను తొలగించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసినట్లు జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య మాజీ అధ్యక్షుడు బచ్చు శివకుమార్ తెలిపారు.. ఈ సందర్భంగా బచ్చు శివకుమార్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఆదిత్య బార్ దగ్గర జరిగిన యాక్సిడెంట్ లో డివైడర్ల లో పెద్ద



చెట్లు ఉండటం వలన వచ్చిపోయే వెహికల్స్ కనబడక యాక్సిడెంట్లు జరుగుచున్నాయని అన్నారు.. రోడ్డు దాటే వాళ్లకు కనపడక పోవడంతో చూసుకోకుండా యాక్సిడెంట్లు జరుగుతున్నవని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండడానికి వీలైనంత త్వరగా రోడ్డు డివైడర్లలో ఉన్న చెట్లని తొలగించాలని కోరారు.

## రోడ్డు భద్రత పై ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సు



**కరీంనగర్ టౌన్,జనవరి 06,ప్రజాజ్యోతి,**

సోమవారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రాంనగర్ లోని సిద్ధార్థ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి,ట్రాఫిక్ సి.ఐ.లు కరీముల్లా ఖాన్,రమేష్ హాజరయ్యారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ సీపీ ఆదేశాల మేరకు విద్యార్థులకు రోడ్డు భద్రత,సెల్ ఫోన్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరుగు అనర్థాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు,ముఖ్యంగా యువకులు వాహనాల పై ఇష్టాను సారంగా వెళ్లకుండా హెల్మెట్ ధరించాలని, ఒక్క వాహనంపై ముగ్గురు వెళ్లడం చట్టరీత్యా నేరమని తెలిపారు.ప్రతి ఒక్కరూ వారి బాధ్యతగా భావించి రోడ్ సేఫ్టీ నియమాలు తెలుసుకొని పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.ప్రసాద్,ట్రాఫిక్ సిబ్బంది,సిద్ధార్థ హై స్కూల్ యాజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాల బలోపేతానికి కృషి

### పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణి

### బైంసా పట్టణంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని పోటీ పరీక్షలకు ఉపయోగపడే క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ స్టడీ మెటిరియల్ ను ఉచిత పంపిణీ చేస్తున్నామని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.సోమవారం భైంసా పట్టణంలో నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు బాసటగా నిలిచేందుకే తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని,గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.తన రెండు నెలల పర్యటనలో అలా గ్రంథాలయాలకు వెళ్లడం జరిగిందని,చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ఇబ్బందులు పడుతున్నారని,కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రాలకు వచ్చి చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనము లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తన సొంత నిధులతో చాలాచోట్ల భోజన ఏర్పాట్లతో పాటు , చేర్ ప్యాడ్స్, వాటర్ కూలర్స్ , సింటెక్ ట్యాంకులు, కొన్నిచోట్ల అదనపు తరగతి గదులకు రేకులు వేయించానని గుర్తు చేశారు.నిరుద్యోగ నిర్మూలనకు పాటుపడతాననిప్రతి ఒక్క పట్టభద్రుడు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని రానున్న రోజుల్లో అన్ని లైబ్రరీలో ప్రభుత్వం తరపున ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.




# ఖని లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**గోదావరిఖని , జనవరి 6(ప్రజాజ్యోతి)**

రైతు భరోసా పథకాన్ని అమలు చేయడంపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది.సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాదరబోయిన రవికుమార్,దీటి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి ఎకరాకు రూ.12వేల చొప్పున రైతు భరోసా పథకం,వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేయాలని,ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించడం అభినందనీయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు ప్రభుత్వమని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు.రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 26 నుంచి ఈ పథకాలన్నింటినీ అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.యువజన కాంగ్రెస్ కార్పోరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ,దాని అనుబంధ సంఘాల నాయకులు పాతపల్లి ఎల్లయ్య,కొలిపాక సుజాతా,బొమ్మక రాజేష్,గట్ల



రమేష్,కొప్పుల శంకర్,నాయిని ఓదెలు,చుక్కల శ్రీనివాస్,యుగంధర్,సింహాచలం,దాసరి విజయ్,ఆడెపు దశరథం,నజీముద్దీన్,గడ్డం శ్రీనివాస్,మాలెం మధు,బుర్ల శ్రీనివాస్,ఎండి గఫూర్,బాబు మియా,కూడుదల శివ,వెంకటరమణ,మద్దెల శ్రీనివాస్,పూసల శ్రీనివాస్,సది,అల్లి శంకర్,గౌస్,ఆవిద్,నాంపల్లి,దొంతుల కిరణ్,శోభ,శారద,రజిత,కనక లక్ష్మి,సుజాత పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ,క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణ పెల్లి యుగంధర్




**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ విభాగం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటుచేయాలని రేవంత్ సర్కార్ ను యుగంధర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ, క్రిటికల్ కేర్ వైద్యం లేకపోవడం మూలంగా రోగులు అత్యవసర సమయంలో సుదూర ప్రాంతాల నుండి అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న ప్రజలకువైద్య సౌకర్య%శీ% లేకపోవడంతో హైదరాబాద్, వరంగల్ లకు వైద్యం చేయించుకోవాలని వైద్యులు చెప్పడంతో వారు క్రిటికల్ పొజిషన్లో వాహనాల్లో వెళుతున్న సందర్భంలో చాలామంది చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని, ఉమ్మడి జిల్లాకు ప్రధాన కేంద్రమైన కరీంనగర్లో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ వైద్య సౌకర్యం అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఉత్తర తెలంగాణకి తల మాణికం ల ఉన్న కరీంనగర్లో క్రిటికల్ కేర్ వైద్య లేకపోవడం మూలంగా ప్రజలు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని యుగంధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చెంచాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సంపూర్ణ మద్దతు



### అన్ని వర్గాల వారికి చేదోడు వాదోడుగా ఉంటా

### నిర్మల్ జిల్లాలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 6, (ప్రజాజ్యోతి)**

ఉద్యోగ,నిరుద్యోగ సమస్యల పై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనకు జీవిత భీమా సంస్థ ఏజెంట్లు సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎల్ఐసి ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.కార్యక్రమానికి విచ్చేసిన నరేందర్ రెడ్డికి ఎల్ఐసి ఉద్యోగులు బ్యాండ్ మేళం తో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా ఉంటూ నిరుద్యోగ సమస్య ను నిర్మలించేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు వెల్లడించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల చాలా చోట్ల గ్రంథాలయాల్లో మౌళిక సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు.ఎల్ఐసి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు గాండ్ల నారాయణ మాట్లాడుతూ. గత 34 సంవత్సరాలనుండి ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పడమే కాకుండా చాలా మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందజేస్తూ ప్రత్యేక్షంగా, పరోక్షంగా 5000 మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశలు కల్పిస్తున్న నరేందర్ రెడ్డి పార్టీలకతంగా స్వచ్ఛందంగా మద్దతిస్తామని వెల్లడించారు.ఎల్ఐసి రంగంలో ఉద్యోగం చేసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు తెలపడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో గాండ్ల నారాయణ,నాగుల శ్రీనివాస్,గంగాధర్,వినోద్ కుమార్ ,రమేష్,జీవన్,భాస్కర్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

### డీసీసీ అధ్యక్షుడిని కలసిన నరేందర్ రెడ్డి

నిర్మల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ కుచాడి శ్రీహరిరావు గారిని సోమవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి పూల బోకె ను అందజేసి శాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఎన్నిక






కరీంనగర్ బ్యూరో, జనవరి 6, ప్రజాజ్యోతి,

భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) అనుబంధ భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సమావేశం సోమవారం రోజున కరీంనగర్ లోని స్థానిక జిల్లా పోస్టు ఆఫీసు ఆవరణలో జరిగింది. బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బిపిఈఫ్ సర్కిల్ కార్యదర్శి లక్ష్మి నారాయణ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, జిల్లా అడ్ హాక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా నాగుల ఆంజనేయులు ,సభ్యులు గా ఎస్ అనిల్ కుమార్, జె.సాయి కృష్ణ, ఎం కమలాకర్, బి ప్రదీప్, పి రమేష్ లను ఎన్నుకున్నారు. అలాగే పోస్టు మ్యాన్ విభాగం పి 4 కన్వీనర్ గామిట్టపల్లి సదయ్య సభ్యులు గా ఒ. విష్ణువర్ధన్, సురేష్, బి మహేందర్, వంశి కృష్ణ లను ఎన్నుకున్నారు. అనంతరం క్యాలండర్ ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలోబీఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ కార్యకర్తలు తిరుపతి రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### కల్యాణ లక్ష్మి,షాది ముభారక్, సీఎం సహాయనిది, చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వవిప్..ఆది శ్రీనివాస్



**కోనరావుపేట జనవరి 6 (ప్రజాజ్యోతి):**

పేదింటి ఆడబిడ్డల వివాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం 85 మంది లబ్ధిదారులకు 85 లక్షల 9వేల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని, సీఎం సహాయ నిధి చెక్కులను 50 మంది లబ్ధిదారులకు 15 లక్షల ఒక వెయ్యి రూపాయల విలువ గల చెక్కులను స్థానిక మండల నాయకులు ఆధ్వర్యంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల తహసిల్దార్ విజయ ప్రకాష్ రావు, రెవెన్యూ సిబ్బంది, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఏల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, నాయిని ప్రభాకర్, నాగభూషణం, వెంకన్న, మందాల లింబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, గొట్టే రుక్మిణి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి బోయినీ దేవరాజు, నాయకులు బొర్ర రవి, మానుక సత్యం, పెంతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**చొప్పదండి ,జనవరి 6 ( ప్రజా జ్యోతి):**

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మహిళ శక్తి కార్యక్రమం లోభాగంగా పట్టణంలో ఏర్పాటు చేసిన మమత సారి డ్రై క్లీనింగ్, రోలింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుమాధవ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎస్సై గొల్లపల్లి అనూష, డీఎంసీ శ్రీవాణి, ఏడిఎంసీ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**సీసీ డ్రైనేజీ నిర్మాణాల ప్రారంభోత్సవం**


చొప్పదండి లోని పలు వార్డులలో సి సి డ్రైనేజీ నిర్మాణాల పనులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ప్రారంభించారు. 3 ,9 ,11 వార్డులలో 15 లక్షల రూపాయల నిధులతో ఈ పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కమిషనర్ నాగరాజు, వైస్ చైర్పర్సన్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు శ్రీనివాస్, సంధ్య, మహేష్, మున్సిపల్ ఏఈ రాజేశం, మేనేజర్ ప్రశాంత్ కుమార్, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు భూమారెడ్డి, పద్మాకర్ రెడ్డి, సాంబయ్య, మల్లేశం, గంగయ్య, కృష్ణ, రామకృష్ణ, కృష్ణ హరి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్గొట్టిన రైతు భరోసా విడుదల చేయాలి

### – అజ్ఞాత వ్యక్తి వినూత్న వార్నింగ్

**హుజురాబాద్, జనవరి 6, ప్రజా జ్యోతి**

ఎగ్గొట్టిన రైతు భరోసా విడుదల చేయాలని గోడ ప్రతులు హుజురాబాద్ లో కలకలం రేపుతున్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ గోడ ప్రతులు ప్రధాన కూడలలో గోడలపై ఉండడం ఏంటనే ప్రశ్నలు ప్రజల్లో వెలువెత్తుతున్నాయి. అసలు హుజరాబాద్ లో ఏం జరుగుతుంది. గోడలపై పోస్టర్లు అతికించిన వ్యక్తులు ఎవరు. ఇలా పలు ఆలోచనలు ప్రజలను మెదల్లను తోలుస్తున్నాయి. అజ్ఞాత వ్యక్తులు గోడలపై ఈ పోస్టర్లను అతికించే సమయంలో నిఘ వ్యవస్థ నిద్రపోతుందా అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. అసలు వారి ప్రశ్నల ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉంది. అసలు ఈ గోడ ప్రతులను అతికించింది ఎవరు. ఇలా ఎందుకు ప్రచారం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ ప్రశ్నలకు స్పందించి ప్రభుత్వం ఏమన్నా చర్యలు తీసుకుంటుందో లేదో... వేచి చూడాల్సిందే.




# సింగరేణి ఆర్జీవన్ లో క్వార్టర్ కౌన్సిలింగ్



**గోదావరిఖని , జనవరి 6(ప్రజాజ్యోతి)**

సింగరేణి ఆర్జి1 లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్ సిఓఎ క్లబ్ లో క్వార్టర్ అలాట్ మెంట్ కమిటి ఆద్వర్యంలో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అన్ని గనులు డిపార్ట్ మెంట్ లలో వివిధ క్యాటగిరిలలో పని చేస్తున్న (ఎన్.సి.డబ్ల్యూ.ఏ) క్యాటగిరి-1 నుండి క్యాటగిరి-6 వరకు గల ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అర్.జి. 1 జిఎం లలిత్ కుమార్ హాజరై కౌన్సిలింగ్ ను ప్రారంభించారు. స్థానిక గాంధీనగర్, శారదానగర్, విటల్ నగర్, తిలక్ నగర్, బస్టాండ్ కాలని లలో లోని డి,టి-2,ఎంబి,ఎస్టీ-2 టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ మొత్తం 384 క్వార్టర్ లకు గాను 41 మంది మాత్రమే హాజరయ్యారని, అర్హత, క్యాటగిరిని, పదవిని ఆధారంగా క్వార్టర్లను కేటాయించినట్లు జియం చెప్పారు. కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, సంక్షేమాదికారులు గణేష్, ఇక్బాల్ షరీఫ్, దేవాచారి, రవీందర్, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాలాజీ అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం,భోజనం అందించడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి



**కరీంనగర్,జనవరి 6, (ప్రజాజ్యోతి)**

బాలాజీ అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల బంధువులకు నిత్యాన్న భోజన పంపిణీ కార్యక్రమం రెండవ వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. సుదూర ప్రాంతాల నుండి ఇక్కడ చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా అల్పాహారం, భోజనం అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో పాటు ఉంటున్న వారికి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో పలువురు పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ బదిరుల పాఠశాలకు సీసీ కెమెరాలు, గ్రైండర్, సౌండ్ సిస్టం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆర్ఎంవో నవీన, బాలాజీ సేవా సమితి ఫౌండర్ రాచమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**జమ్మికుంట, జనవరి6, ప్రజాజ్యోతి :**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హౌస్ అరెస్ట్ కు నిరసనగా హైదరాబాద్ కు వెళ్లిన జమ్మికుంట కు చెందిన 40 మంది బిఆర్ఎస్ నాయకులను మాదాపూర్ పోలీసులు మార్గమధ్యలో అరెస్టు చేశారు. అనంతరం మోకిలా పోలీస్ స్టేషన్ కు తరలించారు.. అరెస్ట్ అయిన వారిలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పీఏ సీ ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, సురేందర్ రెడ్డి ,హుజూరాబాద్ పీ ఏ సి ఎస్ చైర్మన్ కొండల్ రెడ్డి, హుజూరాబాద్ ఎం పీ పి సురేందర్ రెడ్డి, పొనగంటి శ్రీదర్, పనికారి రమేశ్, రాజు, ప్రవీణ్ లు ఉన్నారు.



## మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తులు

### దరఖాస్తు లకు చివరి తేది ఫిబ్రవరి 28
### పాఠశాల ప్రిన్సిపల్ డి. అయిలయ్య



**జమ్మికుంట, జనవరి6,ప్రజాజ్యోతి :** ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ డి. అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి6 నుండి ఫిబ్రవరి 28 వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఆరో తరగతిలో 100 సీట్లకు,7 నుండి 10 తరగతిలో మిగిలిన ఖాళీలకు ఇల్లందకుంట, జమ్మికుంట మండలాలలోని విద్యార్థులు అప్లై చేసుకోవాలని కోరారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, విశాలమైన తరగతి గదులలో, డిజిటల్ బోర్డుల ద్వారా విద్యా బోధన ఉంటుందన్నారు.. ఆధునిక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్ లు ఉన్నాయని, 9, 10వ తరగతి చదివే బాలికలకు హాస్టల్ వసతి కలదని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ,పిహెచ్, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 125 రూపాయలు, ఓసి విద్యార్థులు 200 రూపాయలు ఫీజుగా చెల్లించి %వశ్రీఖఅస్త్రుఖుఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా అప్లై చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఉంటుందన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు



**జమ్మికుంట, జనవరి6,ప్రజాజ్యోతి :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ తెలంగాణ మాలల జే ఏ సి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మాల మహానాడు నాయకులు రాష్ట్ర బి.జే.పి పార్టీ కార్యాలయ ముట్టడి కి వెళ్తున్న స్థానిక నాయకులను ఆదివారం అర్ధరాత్రి హుజురాబాద్ పోలీసులు వారి ఇండ్లకు వెళ్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ మనువాద మంత్రి అమిత్ షా ఇప్పటికైనా తన తప్పును తెలుసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు చేసిన నాయకులను సాయంత్రం వరకు స్టేషన్లో ఉంచి, సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సొల్లు బాబు, రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి, జిల్లా నాయకులు తొగరు స్వామి, నీరటి రమేశ్ కుమార్, తొగరు సంపత్ తదితరులు పాల్గొన్నారు..

## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట...

### కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా...

**కోనరావుపేట జనవరి 6 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో రైతు పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ షాష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రైతు పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు రైతు భరోసా 12 వేలు, ఇందిరమ్మ ఇల్లు, పింఛను పెంపు, రాష్ట్రంలోని ప్రతి మహిళకు 2500, కొత్త రేషన్ కార్డులు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రులకు మండల శాఖ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోకిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గచ్చుకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి పౌలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారేడ్ల రమేష్ రెడ్డి, కచ్చుకాయల బాల్ రెడ్డి, బైరగొని నందు గౌడ్, రాస రవీందర్, అవధూత శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ కరాటే మాస్టర్ అక్కెనపల్లి వినోద్ కు నేషనల్ అవార్డు...

### మారుమూల ప్రాంతాల విద్యార్థులకు సైతం కరాటే శిక్షణ..
### కరాటే మాస్టర్ అక్కనపెల్లి వినోద్...



**కోనరావుపేట జనవరి 6 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన అక్కెనపల్లి వినోద్ కు బెస్ట్ కరాటే మాస్టర్ నేషనల్ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ చేతుల మీదగా హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా నల్లాల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు కవులకు రచయితలకు అలాగే స్వచ్ఛంద సంస్థలకు మరియు క్రీడా రంగాలకు ఈ అవార్డును ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నేషనల్ అవార్డు గ్రహీత అక్కనపల్లి వినోద్ మాట్లాడుతూ అవార్డును అందించిన సాహిత్య అకాడమికి వినోద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాను కరాటే శిక్షణను 15 సంవత్సరముల నుంచి ఇవ్వడం జరుగుతుందని, అనేక అడ్డంకులను ఎదుర్కొంటు రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యార్థిని విద్యార్థులకు కరాటే శిక్షణను ఇస్తూ రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో వారిని ముందుకు తీసుకుపోతున్నానని అన్నారు. కరాటే శిక్షణలో తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయస్థాయిలో నిలిపేందుకు తన వంతుగా కృషి చేస్తున్నానని,మారుమూల గ్రామాలలో సైతం కరాటే యొక్క ప్రాముఖ్యత తెలిసేలా కార్యక్రమాలను నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామని ఎంతో మంది విద్యార్థులకు కరాటే శిక్షణను అందిస్తున్నానని పేర్కొన్నారు. తనకు శిక్షణను ఇచ్చి ఈ స్థాయిలో ఉండేలా ప్రోత్సహించిన గురువు ఆర్ ప్రసన్న కృష్ణ కు వినోద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎన్ గౌతమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాదె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ జనవరి 6(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమాలకు పూర్తి మద్దతును ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నిటికీ రైతు భరోసా ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులైన రైతులందరికీ 12,000 ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో భూమిలేని రైతులకి ప్రతి ఏటా 12000 ఇస్తామని చెప్పడం,రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం ఈ పథకాలన్నీ జనవరి 26 నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలపడంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేల్ భారత్ క్రీడా పోటీలు

### జ్యోతి ప్రజ్వలన ప్రారంభించిన సీఐ తిరుమల్



**జమ్మికుంట, జనవరి6,ప్రజాజ్యోతి :** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖేల్ భారత్ క్రీడా పోటీలకు హుజురాబాద్ సిఐ తిరుమల్ ముఖ్యతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి క్రీడాలు ప్రారంభించారు.. ఈ సందర్భంగా సిఐ తిరుమల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయని విద్యార్థులందరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలన్నారు.. అదే విధంగా దేశం, సమాజం పట్ల ఆలోచించాలని, విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలన్నారు. అనంతరం కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా విద్యార్థి పరిషత్ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందని, దేశం కోసం పని చేస్తున్నటువంటి విద్యార్థి సంస్థగా దేశ సంస్కృతి సంప్రదాయాల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేసినటువంటి, అనేక మంది జాతీయ నాయకుల స్ఫూర్తిని విద్యార్థులలో నింపడం కోసం ఏబీవీపీ నిరంతరం వివిధ రకాలైన నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని పాఠశాల, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు, క్రీడ, సంస్కృతి ప్రోత్సహించే పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. విద్యార్థులు, కళాశాల యాజమాన్యలు సహకరించి ఖేల్ భారత్ క్రీడా పోటీలు విజయవంతం చేయవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోసుకుల అజయ్, నగర ఉపాధ్యక్షులు రాజకుమార్, హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్, కో-కన్వీనర్ జస్వంత్, స్పోర్ట్స్ కన్వీనర్ హరీష్ కో-కన్వీనర్ బిట్టు కార్యకర్తలు అనురాగ్, విజయ్, రాంచరణ్, సంజయ్,అంజి తదితరులు పాల్గొన్నారు..

## ఆల్ఫోర్స్ హై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి..




**జమ్మికుంట, జనవరి6, ప్రజాజ్యోతి :** హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ హై స్కూల్ యాజమాన్యం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా 2024-25 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే వచ్చే 2025- 26 విద్యా సంవత్సరం కు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాల మీద చర్యలు తీసుకొని పాఠశాల యొక్క గుర్తింపు రద్దు చేయాలని మండల విద్యాధికారి బి శ్రీనివాస్ కి బీసీ అజాది స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ పిర్యాదు చేశారు. విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద హోల్డింగ్స్ తో పాటు ఫ్లెక్స్ బోర్డ్స్ ను ప్రకటనలకు వాడుతున్నారని వెంటనే వాటిని తొలిగించి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్, అభిషేక్, అజయ్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు..

## పోగొట్టుకున్న బంగారు ఉంగరం అప్పగింత



**కరీంనగర్ క్రైం,జనవరి 06,ప్రజాజ్యోతి,**

షాపింగ్ మాల్ లో షాపింగ్ వెళ్ళిన ఓ మహిళా తన బంగారు ఉంగరం పోగొట్టుకోగా ఆ ఉంగరాన్ని కనుగొని సోమవారం పోలీసులు బాధితురాలికి అప్పగించారు,టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కు చెందిన సాన తేజస్విత డిసెంబర్ 31న కరీంనగర్ ముకారాంపురంలోని రిలయన్స్ ట్రెండ్స్ మాల్ లో షాపింగ్ కి వెళ్ళగా ఆమె షాపింగ్ చేస్తున్న సమయంలో తన చేతికి వేలుకు ఉన్న మూడు గ్రాముల బంగారు ఉంగరం అట్టి మాల్ లో పోయింది,దీంతో టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది,అందిన ఫిర్యాదు మేరకు సీఐ సృజన్ రెడ్డి కానిస్టేబుల్ ఎం. మల్లయ్యకు కేసును అప్పగించారు,సీసీ కెమెరాల ద్వారా పోగొట్టుకున్న ఉంగరాన్ని కానిస్టేబుల్ మల్లయ్య చకచాక్యంగా కనుగొని అప్పగించారు,ఈ సందర్భంగా కానిస్టేబుల్ మల్లయ్యను సీఐ అభినందించారు,

## జమ్మికుంట లో గూడ్స్ రైలు బోగీలో మంటలు




**జమ్మికుంట,జనవరి6,ప్రజాజ్యోతి :**

బొగ్గుతో రవాణా చేస్తున్న గూడ్స్ రైలు భోగిలో మంటలు చెలరేగిన ఘటన జమ్మికుంట రైల్వే స్టేషన్ లో చోటు చేసుకుంది. జమ్మికుంట ఫైర్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బిజ్జిగిరి షరీఫ్ స్టేషన్ పరిధిలో బోగీలో మంటలు చెలరేగగా స్టేషన్ సిబ్బంది, సంబంధిత ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా జమ్మికుంట రైల్వే స్టేషన్ లో రైలు ఆపి మంటలు ఆర్పి వేశారు. సకాలంలో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరడంతో భారీ ప్రమాదం తప్పింది.

## భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

**కరీంనగర్ క్రైం,జనవరి 06,ప్రజాజ్యోతి,**

ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం కరీంనగర్ లో చోటుచేసుకుంది,టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ దురుషేడ్ గ్రామానికి చెందిన నేతి తిరుపతి 47 సం. సుతారి పని చేస్తూ జీవిస్తున్నాడు,సోమవారం ఉదయం జ్యోతి నగర్ లోని ఓ కొత్త బిల్డింగ్ లో రెండో అంతస్తులో తడక కట్టుకొని తాపీ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి కిందపడ్డాడు. బలమైన గాయలు కావడంతో ఆసుపత్రికి తరలించాగా మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు,

## జిల్లా కలెక్టర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పి ఆర్ టి యూ టి ఎస్ నాయకులు

**జగిత్యాల, జనవరి 6, ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా కలెక్టర్ బుదుమజ్జి సత్య ప్రసాద్ ని కలిసి పి ఆర్ టి యూ టి ఎస్ 2025 సంఘ డైరీని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పి ఆర్ టి యూ టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్,పడిగెల రాజేందర్ రెడ్డి, భూపతి రావు, సారంగాపూర్ మండల అధ్యక్షులు శంకరయ్య.



# మెగా కంపెనీ యాజమాన్యానికి మేము ఒక్కటే సూచిస్తున్నాం

**-ఈ ప్రాంతానికి సంబంధించి ప్రతి రూపాయిని ఇక్కడి అభివృద్ధికే వినియోగించాలి**

**-విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**ధర్మపురి (జనవరి 06)ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు. మొదటగా కోటిలింగాల లోని కోటేశ్వర స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ,ఇరిగేషన్,రెవెన్యూ,ఇతర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్లో పాల్గొని ఆలయ అభివృద్ధి, ఇతరత్రా అంశాల పై అధికారులు వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించారాదని,ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు ఏమి ఉన్న వెంటనే పూర్తి చేయాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని,త్రాగునీటి సదుపాయం,మరుగుదొడ్ల నిర్మాణం వంటివి పూర్తి చేయాలని,వచ్చే భక్తులకు బట్టలు మార్చుకోవడానికి శాశ్వత షేడ్ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,మండలానికి సంబంధించిన సాగు నీటికి విషయంలో కూడా రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఒక ప్రాంతంలో ప్రాజెక్టు ను ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత అభివృద్ధికి సి యస్ ఆర్ నిధులను వినియోగించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు వాటిని పట్టించుకోలేదని,గత ప్రభుత్వంలో దాదాపు 20వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం లింక్ 2 నిర్మాణం ద్వారా ఇక్కడి నీటినీ సిద్దిపేటకి తరలించడం జరిగిందని,మెగా కంపెనీ యాజమాన్యానికి మేము ఒక్కటే సూచిస్తున్నామని ఈ ప్రాంతానికి సంబంధించి ప్రతి రూపాయిని ఇక్కడి అభివృద్ధికే వినియోగించాలన్నారు. అదే విధంగా ఈ ప్రాంత పారిశుధ్యం విషయంలో కూడా 2 లక్షల 99 వేల రూపాయల నిధులు మంజూరు అయి ఉన్నాయని మరో 3 లక్షల రూపాయల అవసరం ఉందని అధికారులు చెప్పడం జరుగుతుందని,దానికి నా ఏసీడీపీ నిధులనుంది 3 లక్షల రూపాయలను మంజూరు చేస్తామని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక కావాలి

**అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి**


**జగిత్యాల, జనవరి 6, ప్రజా జ్యోతి:**

గత సంవత్సరం డిసెంబర్ నెలలో స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలలో ఎంపికైన 22 మంది మంది విద్యార్థులు ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుచున్న రాష్ట్రస్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన , రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన లో పాల్గొనుటకు వెళుతున్న విద్యార్థుల బస్సుకు అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై మన జగిత్యాల జిల్లాకు గుర్తింపు తేవాలని వారు కోరారు ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్ డిసిఇబి



సెక్రెటరీ మురళీ మనోహర చారి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు గైడ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు

# తప్పు లేకుండా చితకబాదిన ఎస్సై



**బాధితుడి ఆరోపణ**

**నిబంధనలకు లోబడి చర్యలు తీసుకున్నాయి-ఎస్సై**

**కొడిమ్యాల,జనవరి 06,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన యువకుడు ఎస్సైపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రాచకొండ రాజేందర్ అనే వ్యక్తి తాను డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న స్థానిక పోలీసులను గమనించకుండా వేగంగా బైక్ నడుపుకుంటూ వెళ్లిపోయినందుకు ఎస్సై సందీప్ తన ఇంటి మీదకు వచ్చి దాడి చేసి కొట్టాడని సోమవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ చిన్న తప్పిదానికి చితకబాదారని చెవికి గాయమైందని బాధితుడు పేర్కొన్నాడు. పోలీసులు ఇంటి మీదకు వచ్చి దౌర్జన్యం చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

**నిబంధనలకు లోబడి చర్యలు తీసుకున్నాం**

**-ఎస్సై సందీప్**

యువకుడిని అకారణంగా చితక బాధారన్న ఆరోపణలపై స్థానిక ఎస్సై సందీప్ ను వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తూ విధి నిర్వహణలో ఉన్న తమపైకి అతివేగంగా బైక్ నడుపుకుంటూ రావడమే కాక పోలీస్ సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించాడని ఎస్ఐ తెలిపారు. అతని ఇంటి పైకి వెళ్లి దౌర్జన్యం చేయలేదని, ఈ తతంగాన్ని గ్రామస్తులు గమనించారని తాము నిబంధనలకు లోబడే నిందితుడిపై చర్యలు తీసుకున్నామని ఎస్సై తెలిపారు.



## ఆర్టీఏ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల రురల్ ,జనవరి 6, ప్రజా జ్యోతి:**
జగిత్యాల జిల్లా ఆర్టీఏ కార్యాలయం తాటిపల్లి గ్రామం లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2025 సడక్ సురక్ష అభియాన్–జాగ్రత్త కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై దిశానిర్దేశం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో డి టి ఓ శ్రీనివాస్,ఎంవిఐ వెంకన్న , ఏ ఎం వి ఐ రామరావు, అజీజ్, రియాజ్ ,నాయకులు నాడేం శంకర్,ఆంజనేయులు, యం ఏ ఆరిఫ్,శ్రీకాంత్,అభి,గిరి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కండ్లపల్లి మోడల్ స్కూల్ సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల రూరల్, జనవరి 6, ప్రజా జ్యోతి**
జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి మోడల్ స్కూల్ 21 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం మోడల్ స్కూల్ ను సందర్శించి వసతి సౌకర్యాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.మోడల్ స్కూల్ లో ప్లే గౌడ్,డైనింగ్ హాల్,స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఏర్పాటుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత దేవి,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపిడిఓ రమాదేవి, డి ఈ మిలింద్,ప్రిన్సిపాల్ సరిత దేవి,ఎం పి ఓ రవి బాబు,ఎం ఈ ఓ గాయత్రి,ఏ ఈ రాజమల్లయ్య,నాయకులు బాలముకుందం, రజిత శేఖర్,బోడ్డు దామోదర్, దుమాల తిరుపతి,నాగిరెడ్డి గంగారెడ్డి,ఆరే రవి,నక్క హరీష్,సత్తయ్య,కార్యదర్శి మహేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణ 4వ వార్డు లో 20 లక్షల నిధులతో,3వ వార్డు నాగేంద్ర నగర్ లో 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.
ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్లు క్యాదసు నవీన్,చదువుల తిరుపతమ్మ కోటేశ్,నారాయణ రెడ్డి,పంబల రాంకుమార్,నాయకులు క్యాదాసు నాగయ్య,గుమ్మడిసత్యం,దయల శంకర్,చేట్పల్లి సుధాకర్,కోలగానిసత్యం, రామకృష్ణరెడ్డి,మతీన్,ఖలేం,మనోహర్ రావు,ఈశ్వర్, రాచర్ల విజయ్,ఆరిప్,శరత్ రావు,రంగుమహేష్,గుమ్ములా అంజయ్య,శ్రీరామ్ భిక్షపతి,ప్రసాద్ గౌడ్,కూతురుశేఖర్,రాం ప్రసాద్,ప్రభాకరరావు,వంశి బాబు,ఏనుగుల రాజు,గంగాధర్, ఏ ఈ అనిల్, కౌన్సిలర్లు, వార్డు నాయకులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న మహా అన్నదాన కార్యక్రమం.



– ప్రారంభించిన బండారి రమేష్ దంపతులకు ఘనంగా సన్మానం



**మల్లాపూర్ జనవరి 06,ప్రజాజ్యోతి :**
మల్లాపూర్ మండలకేంద్రంలో కొలువు దిరిన కనక సోమేశ్వరుడి సన్నిధి ప్రతి సోమవారం భక్తులతో కిటకిటలాడుతుంది.కోరిన కోర్కెలు తీర్చే సోమేశ్వరుడి కొండ కింద మహా అన్నదాన కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తి చేస్తుందని ఆలయ కమిటీ సభ్యులు వివరించారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం జనవరి మాషం లో వచ్చే మొదటి వారం బండారి రమేష్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని 10 సంవత్సరాల క్రితం బండారి రమేష్ దంపతులు ప్రారంభించారు.కాగా ఆ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సంఘ గంగారాజాం మాట్లాడుతూ ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ తుకారం,కమిటీ సభ్యులు ముష్కరి రమేష్,చెంబు తిరుపతి, చిప్ప శంకర్, సుంకేటి జీవన్,దివాకర్, డాక్టర్ రాజా గంగారం,అర్చకులు ప్రభాకర్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో జనవరి 06 ప్రజా జ్యోతి,,:**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు



తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, బి, ఎస్ లత గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చూపండి..

### దివ్యాంగులైన ముగ్గురు పిల్లల పోషణ భారమైందని ఆవేదన
### ఆత్మ హత్యకు హనుమతించండి
### జగిత్యాల జిల్లా ప్రజావాణిలో మహిళ వినతిపత్రం

**జగిత్యాల బ్యూరో జనవరి 06 ప్రజా జ్యోతి:**
తనకు ఏదైనాఉద్యోగం ఇప్పించి తనకు ఉపాధిచూపాలని లేనిపక్షంలో కారుణ్య మరణానికి అయినా అనుమతించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన ప్రజా వాణిలో కలెక్టర్కు వినతిపత్రం అందజేసింది.
జగిత్యాల జిల్లా రాయికల్ మండలంఅల్లీపూర్ గ్రామానికి చెందిన నక్కసునీత ప్రజావాణిని ఆశ్రయించింది.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ముగ్గురుమానసిక దివ్యాంగులైన పిల్లలతో ఉపాధిలేక పోషణ భారంగా మారిందనిఆవేదనవ్యక్తం చేసింది. తన భర్త ఉపాధి కోసంగల్ఫ్ దేశానికి వలస



వెళ్లినట్లు చెప్పింది.పీజీ స్పెషల్ బీఈడీ చదివిన తనకుకాంట్రాక్టు పద్ధతిలో ఏదైనా ఉద్యోగం
ఇప్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్నికోరింది. తనకు ఉద్యోగం ఇవ్వడానికి370 జీవో అడ్డుగా ఉందని అధికారులుచెబుతున్నారని, కనీసం తన భర్తకైనా ఏదోఒక ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలనివేడుకున్నది. అయితే ఇటీవల డీఎస్సీలో 40% మార్కులు సాధించినట్లుతెలిపింది. ఉద్యోగం ఇవ్వడం సాధ్యంకానిపక్షంలో ముగ్గురు పిల్లలతో సహాతనకు ఆత్మహత్యే శరణ్యమని అందుకేకారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరింది

## రాష్ట్రస్థాయి పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో జనవరి 05 ప్రజా జ్యోతి:**
మంత్రి కప్ – 2024లో భాగంగా జగిత్యాల జిల్లా క్రీడాకారుల రాష్ట్ర స్థాయి పతకాలు సాదించిన సందర్భములో సోమవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (ఎల్బీ), అదనపు కలెక్టర్ (రెవిన్యూ), రెవిన్యూ డివిజినల్ అధికారులు, జిల్లా అధికారుల ఆద్వర్యములో బాక్సింగ్ (తేజస్విని చీఫ్– సిల్వర్, వి అఖిల్ –కాంస్య, జే బాలాజీ–కాంస్య), యోగాలో –సాయి ప్రసన్న–కాంస్య, కే మిక్విత్–గోల్డ్) పవర్ లిఫ్టింగ్‌లో బి శ్రావణి–కాంస్య, కే పూజిత–కాంస్యం, పీ.జ్యోత్సన–సిల్వర్, ఐశ్వర్య–సిల్వర్, స్వాప్నిక–గోల్డ్) రాష్ట్ర స్థాయి క్రీడలలో పతకాలు సాదించిన క్రీడాకారులకు మెడలో బహుకరించిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డా.కోరుకారు. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.




## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్

**జగిత్యాల జనవరి 06 ప్రజా జ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశానుసారంగా సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసినారు.ఈవీఎంల భద్రత ప్రతి నెల చేసే తనిఖీలో భాగంగా ఈరోజు సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ మధు సుదన్, ఎలక్షన్ సూపర్డెంట్ , ఎమ్మార్వో పాల్గొన్నారు.

